నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,18 ఏప్రిల్ 2024



## వైసీపీ పార్టీకి బీసీలు బ్యాక్ బోన్ - కన్నబాబు

- కన్నబాబు చేస్తున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై వైసీపీలో చేరా
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వాసంశెట్టి



**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** ఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు చేస్తున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై వైసీపీలో చేరానని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వాసంశెట్టి రాజేశ్వరరావు తెలిపారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు, కన్నబాబు సమక్షంలో, కాకినాడ రూరల్ ఏఎంసీ ఛైర్మన్, మరియు వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గీసాల శ్రీను ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వాసంశెట్టి రాజేశ్వరరావు తమ అనుచరులు సుమారు 200 మంది పైగా తెలుగుదేశం పార్టీ నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ బీసీల పక్షపాతి అని వైసీపీ పార్టీకి బీసీలు బ్యాక్ బోన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెంకె రాధా మనోహర్, పలివెల వీరబాబు, కాళ్ళ లక్ష్మణరావు పాల్గొన్నారు.

# శ్రీరామ రక్ష...సర్వ జగద్రక్ష







- అయోధ్య నగర్, సాయిబాబా దేవాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

- సీతారాముల కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించిన కొమ్మన సతీష్ దంపతులు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అయోధ్య నగర్, సాయిబాబా దేవాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో సూర్య ఉమ్మడి గోదావరి జిల్లాల బ్యూరో చీఫ్, న్యాయవాది కొమ్మన సతీష్ దంపతులు పాల్గొని శ్రీ సీతారాముల కల్యాణ దివ్య మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మన సతీష్ మాట్లాడుతూ దశావతారాల్లో ఏడవ అవతారంగా, రావణ సంహరణార్ధమై, శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు జన్మించారు అని, ప్రతి సంవత్సరం ఈ రోజునే శ్రీరామనవమిని పండగలా జరుపుకుంటాం అని,శ్రీరాముని జన్మదినమైన చైత్రశుద్ధ నవమినాడు"శ్రీరామనవమి" గాపూజలు జరుపుకుంటుంటారని,. దేశవ్యాప్తంగా రామునికి పూజలు జరుగుతాయి. శ్రీరామనవమి రోజున వీధులలో పెద్ద పెద్ద తాటాకు పందిళ్ళు వేసి, సీతారామ కళ్యాణం చేస్తారని, శ్రీరాముడికి అరటి పండ్లంటే ప్రీతికరం అని, కొలిచేటపుడు అరటిపండ్లతో నివేదన తప్పనిసరి అని, ఇళ్ళల్లో కూడా యధాశక్తిగా రాముని పూజించి వడపప్పు, పానకం, నైవేద్యం చేసి అందరికీ పంచుతారనిఅన్నారు.అలానే ఉత్సవాల్లోభాగంగాఅన్నదానం నిర్వహిస్తుంటారని, మనమందరం ఆ సీతారాముల జీవనం నుంచి ఎంతో నేర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆ పుణ్య దంపతులవలెఆదర్శజీవనంసాగించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వరప్రసాద్ దంపతులు, సురేష్ దంపతులు కళ్యాణం నిర్వహించారు.

ప్రముఖ రాజకీయ నాయకులు ఉప్పాల చిన్న, యాళ్ళ చినబాబు, దంగేటి నరసింహమూర్తి, ప్రసంగి ఆదినారాయణ, కలిదిండి సురేష్, నల్ల శ్రీనివాసు, చెరుమిళ్ళ సత్యనారాయణ, పూజారి సుబ్బారావు, అశేష భక్తజనం, పెద్ద యెత్తున మహిళలు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**రంపచోడవరం,మేజర్‌న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామగ్రామాన శ్రీరామ నవమి వేడుకలుమంగళవారంఘనంగా ప్రారంభమయ్యాయి. చలువరాతి పందిళ్ళు వేసి రామాలయాల వద్ద శ్రీ సీతారామకళ్యాణంమంగళవాయిద్యాలూ వైభవంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో శ్రీ సీతారామ లక్ష్మణ హనుమ సమేతంగా కొలువైన శ్రీ కోదండ రామాలయంలో శ్రీ ఇంద్రగంటి పవన్ శర్మ ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం శ్రీరామచంద్రమూర్తికి పట్టాభిషేక ఘట్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వామి బ్రహ్మశ్రీ యజ్ఞసూర్యసాయికిరణ్ ప్రత్యేక పూజలు జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యి కనులారా వీక్షించి స్వామిని దర్శించి వడపప్పు పానకాలు వగైరా తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు విశ్వహిందు పరిషత్ జిల్లా కోశాధికారి నీలబోయిన శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరెడ్డి క్రిష్ణ కిషోర్, మండల కార్యదర్శి వెలిశెట్టి భద్రం, సభ్యులు రావూరి పుష్కరం, ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా సంయోజిక్ గుడ్ల అంక శ్రీనివాసరెడ్డి, ధర్మ ప్రచార భక్త మండలి సభ్యులు వీరభద్ర గుప్తా ధంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయ కర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి మాట్లాడారు. కాగా స్ధానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆంజనేయ స్వామి గుడిలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. పల్లకి సేవలో ఏ.ఎస్.పి జగదీశ్ అడహళ్లి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వాల్మీకి విగ్రహం వద్ద మాజీ సర్పంచ్ వై నిరంజనీ దేవి ఆధ్వర్యంలో అద్దంకి వేంకటేశ్వర రావు శ్రీసీతారాముల కళ్యాణం చేయించారు. పలు గిరిజన గ్రామాలలో రామాలయాల వద్ద అత్యంత ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం ఆదివాసీలు నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదర్శ దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణం శ్రీరామనవమి వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు ఆధ్వర్యంలో సీతారాముల పటాలకు పండితులతో శాస్త్రోక్తంగా ప్రత్యేకపూజలు నిర్వహించి ప్రసాదం,మధురమైన పానకం భక్తులకు పంపిణీ చేశారు. పౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయి రామ్ వర్మ, ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి అవనిగడ్డ శ్రీరాములు, ఏలూరు జిల్లా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉప్పు మురళీకృష్ణ సహకారంతో భీమునిపట్నం నియోజకవర్గ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు గోగినేని రవి చౌదరి మాతృమూర్తి గోగినేని కృష్ణకుమారి జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం జరిగింది ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో రామరాజ్యం రావాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ నగర, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు, ముమ్మిడివరం ఫౌండేషన్ అధ్యక్షులు అంగాని శేషగిరి వర్మ, ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్, శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో ప్రజల ఆస్తులకు ప్రజలకు రక్షణ లేదు - కొండబాబు





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల అరాచక పాలనలో కాకినాడ నగర ప్రజల ఆస్తులకు, ప్రజలకురక్షణలేకుండా పోయిందని, వైసీపీ అరాచక అవినీతి పాలన అంతానికి తెలుగుదేశం కూటమి అభ్యర్థులను గెలిపించాలని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు కోరారు. కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వనమాడి కొండబాబు స్థానిక 19 వ డివిజన్లో పర్యటించి గడపగడపలో సూపర్ ఫిక్స్ పథకాలను వివరిస్తూ సైకిల్ గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ బలహీన వర్గాల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలు సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ సూపర్ ఫిక్స్ పథకాలను ప్రవేశపెట్టి పేద వర్గాలను ఆదుకోవడం జరుగుతుందని, జగన్ రెడ్డి అరాచక పాలన అంతానికి ప్రతి ఒక్కరు తమ ఓటును ఉపయోగించి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించి, వైసీపీ అరాచక పాలన అంతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, గత ఐదేళ్ల కాలంగా ఆంధ్ర రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి అక్రమ సంపాదినే ధ్యేయంగా దోపిడీ పరిపాలన కొనసాగిస్తుందని, వైసిపి దోపిడీ పాలనతో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా కుదేలు అయ్యి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత నేడు ఎంతైనా ఉందని కొండబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, మాజీ కార్పొరేటర్ పలివెల రవి అనంత కుమార్, డివిజన్ నాయకులు చింతపిల్లి తాతారావు, గ్రంధి కాశీరత్నం, మల్లిబాబు, యండమూరి చంద్రరావు, మిరియాల కుమార్, కుమార్, సంఘాని సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి వెంకన్న కళ్యాణ మహోత్సవాలు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుపతిగా పేరొందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవాలు గురువారం నుంచి వారం రోజులపాటు వైభవంగా జరగనున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు స్వామివారి రథోత్సవం, రాత్రి 7 గంటలకు కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్ తెలిపారు. భక్తులకు తాగునీటి సదుపాయం తదితర ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతోంది. రహదారులు, కల్యాణ వేదిక వాహనాల ప్రాంగణాలను తీర్చిదిద్దారు. ఆలయం వద్ద మాడ వీధుల్లో ఏడు శనివారాలు ఏడు ప్రదక్షిణలు చొప్పున 49 ప్రదక్షి ణలు చేసి స్వామివారిని దర్శిస్తే కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. 18న ఉత్సవాల అంకురార్పణ, ధ్వజారోహణం 19న ఎదుర్కోలు ఉత్సవం, రథోత్సవం, రాత్రి 7 గంటలకు కల్యాణం 20న శాంతి హెూమం, పొన్నవాహన మహో త్సవం 21న సదస్యం తెప్పోత్సవం, 23న మహాపూ ర్ణాహుతి, చక్రస్నానం, ధ్వజావరోహణ, 24న శ్రీపుష్పోత్సవం (పవళింపు సేవ) తో ఉత్సవాల ముగింపు. 1931లో వాడపల్లి తీర్థం రోజున రథోత్సవం జరుగుతుండగా రథం మీద ఉంచిన గాంధీ చిత్రపటాన్ని త్రివర్ణ పతాకాన్ని బ్రిటీషు పాలకులు తొలగించడంతో వారిని ఎదిరించి తుపాకీ గుళ్లకు బలై పలువురు దేశభక్తులు అసువులు బాశారు. అందుకే ఇక్కడ రథోత్సవ కార్యక్రమానికి ప్రత్యేకత నెలకొంది. కళ్యాణోత్సవాలు తిలకించేందుకు రాష్ట్రాల నుండి లక్షలాదిమంది వచ్చేఅవకాశం ఉన్నందున వారికి తగ్గ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# టిఎన్జిపితో వజ్రం లాంటి పాలన

- టిఎన్జిపి జాతీయ అధ్యక్షుడు నాగబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తెలుగు నవగర్జన పార్టీ (టిఎన్జిపి)తో వజ్రం లాంటి మేలైన పాలన అందిస్తామని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాట్రు నాగబాబు తెలిపారు. తన టీఎన్జీపి పార్టీకి వజ్రం గుర్తును కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించిందని ఆయన చెప్పారు. బుధవారం కాకినాడలోని తన కార్యాలయంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి పార్టీ విధి విధానాలను మేనిఫెస్టోలను వివరించారు. అష్టదిగ్బంధనం పేరుతో పార్టీ మేనిఫెస్టోని రూపకల్పన చేసామని దానిలో కాకినాడ అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా మేనిఫెస్టో రూపొందించానని చెప్పారు. అష్టదిగ్బంధనం ద్వారా వ్యవస్థలో మార్పు, ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉచిత న్యాయం, రైతే రాజు, జాబ్ క్యాలెండర్, మద్యపాన నిషేధం, కుటుంబ భద్రత వంటిఎనిమిదిఅంశాలను పొందుపరిచామన్నారు. కాకినాడ సిటీ అసెంబ్లీకి, పార్లమెంటుకు తాను పోటీ చేస్తుండగా ముమ్మిడివరానికి మల్లాడి కృష్ణారావు, కాకినాడ రూరల్ కి కొరమాటి మహర్షిని పోటీలో నిలుపుతామన్నారు. ఈ నెల 20వ తేదీన నామినేషన్ వేస్తున్నట్లు చెప్పారు. వివిధ పార్టీలో టికెట్లు ఆశించి బంగపడ్డ నాయకులకు తాము ప్రత్యేకమైన గుర్తింపునిస్తామని వారికి పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా కేటాయిస్తామని చెప్పారు. యువత అంతా ఈ పార్టీలో చేరి తనను ఆశీర్వదించాలని నాగబాబు సూచించారు.ఈ సమావేశంలో నాయకులు వనము రాజు, గరగ శివరామకృష్ణ, ములికి బైరవ, విజయ్ కౌలు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి నామినేషన్ల స్వీకరణ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఈనెల 18వ తేదీ నుండి నామినేషన్లు ప్రక్రియ ప్రారంభమవుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల అధికారులకు సూచించారు. సాధారణ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నిర్వహణకు రిటర్నింగ్ అధికారులందరూ సర్వ సన్నదంగా ఉండాలని మీనా సూచనలు జారీ చేశారు. విజయవాడ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ప్రధాన ఎన్నికల అధికారి మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు పాడేరు జిల్లా కలెక్టర్ విజయ సునీత రంపచోడవరం ఐటిడిఎ కార్యాలయం నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్, రోజువారి నివేదికలు పంపిణీ, ఏపీక్ కార్డులు జనరేషన్, సీజర్ మ్యానేజ్ మెంట్ రిపోర్టు తదితర అంశాలపై సమీక్షించారు. నిఘా బృందాలను పటిష్టం చేయాలని, అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్వోలు, కలెక్టరేట్ నుండి జిల్లా రెవెన్యూ అధికారి బి.పద్మావతి హాజరయ్యారు.

# హెూప్ ఐలాండ్‌ను పర్యాటక కేంద్రంగా చేస్తా

- ముమ్మిడివరం టీడీపీ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు



అమలాపురం/ ముమ్మిడివరం, మేజర్ న్యూస్ : ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలో ఎన్నో పర్యాటకంగా అభివృద్ధి చెందాల్సిన ప్రదేశాలున్నాయని, వాటిలో ముఖ్యమైన హెూప్ ఐలాండ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తానని ముమ్మిడివరం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఊటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు)అన్నారు.

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన హెూప్ ఐలాండ్‌లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో మమేకమైన సుబ్బరాజు తొలుత శ్రీరామనవమి వేడుకలో పాల్గొన్నారు. అనంతరం హెూప్ ఐలాండ్‌లో ఇంటింటా తిరిగి ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు సైకిల్ గుర్తుపై ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బరాజు మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గంలో హెూప్ ఐలాండ్ ఒక స్వర్గసీమలాంటిదన్నారు. ఈ ఐలాండ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేయడం ద్వారా ముమ్మిడివరం నియోజకవర్గానికి ఎంతో గుర్తింపు వస్తుందన్నారు. అదేవిధంగా ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటుచేసుకున్న అగ్నికుల క్షత్రియుల సమస్యలు సుధీర్ఘకాలంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, స్థానిక ఎమ్మెల్యే ఈ అయిదేళ్ల పాటు పూర్తి నిర్లక్ష్యం చేశారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ముమ్మిడివరం నియోజకవర్గంలోని గంగ పుత్రులందరికీ తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతీ సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు. తమ ప్రాంతం విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బరాజుకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ, జనసే, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ఆత్రేయపురంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ వేడుకలలో పెద్ద రామాలయం వద్ద చంపాటి సుమంత్ వర్మ దంపతులు. చిన్న రామాలయం ముదునూరి వెంకట్‌రాజు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో కోదండరామ స్వామి ఆలయాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారామచంద్ర స్వామి వారి దర్శనం భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే పలు ఆలయాల వద్ద సాంప్రదాయబద్ధంగా బెల్లం పానకం భక్తిశ్రద్ధలతో తయారుచేసి స్వామివారికి నైవేద్యం సమర్పించి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు. పెద్ద రామాలయం వద్ద భారీ అన్నదానం నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
గురువారం
18 ఏప్రిల్ 2024


## జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి బైక్ ర్యాలీ



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు పట్టణం మెయిన్ రోడ్ బాయ్స్ హై స్కూల్ నుండి గొల్లప్రోలు మెయిన్ రోడ్డు మీదగా వివిధ వార్డులలో పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, పిఠాపురం జనసేన పార్టీ నాయకుడు డాక్టర్ పిల్లా శ్రీధర్ ల ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సినీనటుడు నాగబాబుతో జనసైనికులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లప్రోలు మెయిన్ రోడ్ లో జనసేన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొణిదెల నాగబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తోనే రాష్ట్ర అభివృద్ధి పురోగతి చెందుతుందని పేర్కొన్నారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో నాగబాబు వెంట పలువురు టిడిపి నాయకులు గుండ సుబ్బారావు, బస రాజబాబు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు పిల్లా శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## వారిద్దరూ ఒక్కటయ్యారు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** రాజకీయాల్లో శాశ్వత శత్రుత్వం, శాశ్వత మిత్రత్వం ఉండదనే నానుడి సాగుతుంటుంది. మంత్రి విశ్వరూప్, గుడ్ సీడ్ ఫౌండేషన్ అధినేత కుంచే రమణారావులది విడదీయని బంధం. విశ్వరూప్ 2014లో ఓటమి తరువాత వారి కుటుంబంతో రమణారావు వెన్నంటి ఉండేవారు. 2019 ఎన్నికల తరువాత మంత్రి విశ్వరూప్‌తో ఆరు నెలల్లోనే వారి మధ్య వివాదం వచ్చేసింది. అప్పటి నుంచి వీరి మధ్య వార్ కొనసాగింది. తనకు అమలాపురం టికెట్ కావాలంటూ రమణారావు మంత్రికి వ్యతిరేకంగా అధిష్టానాన్ని కోరారు. అయితే మంత్రికే టికెట్ దక్కిన నాటి నుంచి రమణారావు ఎటూ తేల్చుకోలేక సతమతమయ్యారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానంటూ సన్నిహితుల వద్ద అంటుండేవారు. అయితే ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి సూచనలతో పాత మిత్రులు ఒక్కటయ్యారు.

# వైకాపా హయాంలోనే దళితులపై దాడులు

- శిరోముండన పోరాట వీరులకు అభినందనలు
- ఎమ్మెల్సీలు తోట, అనంతలను రీకాల్ చేయాలి
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సరిపెల్ల రాజేష్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అధికార వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులు చేసినవారికి పదోన్నతులు కల్పించి వారిని కాపాడుతున్నారని అలాగే శిరోముండనం కేసులో సుమారు 28 సంవత్సరాలపాటు పోరాడిన దళిత వీరులు కోట చిన్నబ్బాయి, కనికెళ్ల గణపతితో పాటు మరణించిన వీరులందరికీ అభినందనలు తెలుపుతున్నామని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సరిపెల్ల రాజేష్ అన్నారు. బుధవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో రాజేష్ టీడీపీ ఎస్సీసెల్ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ సుమారు 28 ఏళ్ల క్రితం ప్రస్తుత ఎమ్మెల్సీ, మండపేట వైకాపా అభ్యర్థి తోట త్రిమూర్తులు తన వెంకటాయపాలెం గ్రామానికి చెందిన దళితులకు శిరోముండనం చేశారని అది ఆనాటి నుంచి నేటి వరకు దశల వారీగా కోర్టులలో విచారణ జరుగుతుందన్నారు. మంగళవారం ఈ కేసు విషయంపై ఎమ్మెల్సీ తోటను ముద్దాయిగా తీర్పు ఇవ్వడమే కాక బెయిలు ఇవ్వడం పట్ల చాలా ఆవేదన వ్యక్తం చేశారు. చట్టంలో ఉన్న లోసుగులను ఆసరాగా చేసుకొని ఆయన బెయిల్ పొందారన్నారు. తోటకు 28 ఏళ్ల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిన ఆ దళిత యువకులను పోరాట వీరులంటూ అభివర్ణించారు. ఎన్నో ప్రలోభాలు గురిచేసినా లొంగకుండా వారి పోరాటం ఎంతో స్ఫూర్తిదాయనిచ్చిందని రాజేష్ చెప్పారు. ఆ కేసులో తోటకు 18 నెలల శిక్ష పడిందని ఆ వెంటనే బెయిలు మంజూరు కావడం బాధ కలిగించిందన్నారు. అన్యాయం దళితులకు జరిగిందని వారు ఇదేమి న్యాయమంటు పైకోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కేసు విషయంపై నోరుమెదపని వైకాపా దళిత మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు బతికి ఉన్నా చచ్చిన శవాలె అంటూ వారిపై ఆగ్రహించారు. రాష్ట్ర హెూం మంత్రి వనిత దళితురాలు అయినా ఈ తీర్పుపై ఆమె స్పందన కరువైందని ఎద్దేవ చేశారు. వైకాపా హయాంలో జగన్ తమకు మేనమామ అంటూ దాడులు, హత్యలు చేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి ఇంటికి ఆ మృతదేహాన్ని డోర్ డెలివరీ చేశారని, అలాగే కరోనాకాలంలో డాక్టర్ సుధాకర్ మాస్కులు అడిగిన పాపానికి ఆయన పిచ్చోన్ని చేసి చనిపోయేలా చేశారని, రాజానగరంలో దళిత యువకుడు ప్రసాదును ఎమ్మెల్యే జక్కంపూడి రాజా గుండు కొట్టించినా వైకాపాలో వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయకపోగా వారిని మరింత ఉన్నత పదోన్నతినిచ్చి అగ్రభాగంలో కూర్చోబెట్టిందన్నారు. న్యాయం కోసం తిరుగుతున్న దళితులకు జరగటం లేదని అదే వైయస్ వివేక హత్య కేసులో సిబిఐ ముద్దాయిగా నిర్ధారించిన అవినాష్ రెడ్డిని మాత్రం అరెస్టు కాకుండా తప్పించుకు తిరగడంలో సీఎం జగన్ సహకరిస్తున్నారన్నారు. తక్షణమే ఎమ్మెల్సీలుగా ఉన్న తోట త్రిమూర్తులు, పడాల అనంత బాబులను రీకాల్ చేసి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని రాజేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైకాపా హయాంలో దళితులపై దాడులు, హత్యలు పెరిగిపోయాయని వారికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాజేష్ అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు చాపల ప్రశాంతి, కొల్లాబత్తుల అప్పారావు, పలివెల రవి, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీరామ నవమి ఉత్సవాలు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు పట్టణంలో శ్రీరామనామి ఉత్సవాలు బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ మందిరాలను పూలమాలతో అందంగా అలంకరించారు. పట్టణంలోని ఎనిమిదో వార్డ్ పాతపేట రామాలయం, ఆంధ్ర సుగర్స్ ఫ్యాక్టరీ క్లబ్, రౌండ్ రామాలయం, మొక్క చింతల రామాలయం, కోర్టు సమీపంలోని న్యాయగణపతి, న్యాయ ప్రసన్నాంజనేయ స్వామి, దగ్గు వారి వీధి, గౌతమి నగర్ రామాలయాల్లో సీతారాముల కళ్యాణం ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని పూజలు నిర్వహించి కళ్యాణ ఉత్సవాన్ని తిలకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాముడు మాట కోసం రాజ్యాన్ని వీడిన ధర్మమూర్తి అన్నారు. ప్రజా బాంధవుడు, ఆదర్శ పాలకుడు, ఎన్నో సుగుణాలు కలిగిన వ్యక్తి రామచంద్ర మూర్తి అని ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. స్థానిక రౌండ్ రామాలయం వద్ద కళ్యాణం అనంతరం 3000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ అనంతరం స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన పానకాన్ని భక్తులకు అందజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఉమ్మడి కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరిగెల అరుణ కుమారి తదితరులు పట్టణంలో అన్ని దేవాలయాలు సందర్శించి కళ్యాణ ఉత్సవాలలో పాల్గొన్నారు.

### వైసీసీ సభ్యత్వానికి రాజీనామా చేసిన కొఠారు అశోక్ బాబా

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు అసెంబ్లీ నియోజవర్గంలోని చాగల్లు మండలానికి చెందిన వైసీపీ పార్టీ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కొఠారు అశోక్ బాబా తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. బుధవారం కొవ్వూరు ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పార్టీలో ఎన్నో అంతర్గత విభేదాలు ఉన్నాయని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోకపోవడంతో మనస్థాపం చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లు నియోజవర్గ పరిధిలో అభివృద్ధి చేసుకోలేకపోయామని కమ్మ కార్పొరేషన్ ద్వారా ఒక రూపాయి నిధులు కేటాయించి కార్యకర్తలకు ఎటువంటి సహాయం చేయాలేననే బాధ నాలోఉందన్నారు. 30 సంవత్సరాలుగా మా కుటుంబం రాజకీయాల్లో ఉన్నప్పటికీ గతంలో జడ్పిటిసి అభ్యర్థిగా ఓడిపోయానని అయినప్పటికీ తానేటి వనితను 2019లో గెలుపు కోసం పనిచేసామన్నారు. వైసీపీ పార్టీలో రాను రాను వ్యక్తిగత విమర్శలకు దిగజారటంతో మనసు చలించిపోయి పార్టీ సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది అన్నారు. భవిష్యత్తు కార్యాచరణ నియోజకవర్గ ప్రజలు, చాగల్లు మండల కార్యకర్తలు, నాయకులతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. నాతో పాటు చాగల్లు మండలం మల్లవరం గ్రామానికి చెందిన జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు లకంసాని శ్రీనివాసరావు కూడా రాజీనామా చేయడం జరిగిందన్నారు.

### అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం

-ఆలయ అర్చకులు పురుషోత్తమాచార్యులు



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** వరరామచంద్రాపురం మండలం శ్రీరామగిరి,గ్రామంలో వెలసిన సీతారాముల కళ్యాణం చైత్రశుద్ధ నవమి అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం12 గంటలకు కాస్త అటు ఇటుగా పరిపాటి ముహూర్తం సమయం కాగానే వధూవరులు సీతారాముల తలపై జీలకర్ర బెల్లం ఉంచుతారు. తరువాత కళ్యాణ మండపంలో కళ్యాణ తంతు నిర్వాహించారు. ఈ ప్రధాన ఘట్టాన్ని ప్రధాన అర్చకులు పురుషోత్తమాచార్యులు నిర్వహించారు. ఎండవేడి తీవ్రత ఎక్కువగా ఉన్నా భక్తులు భారీగా తరలివచ్చారు. అధికారులు భక్తులకోసం ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. చలువపందిళ్లు నీడలో భక్తులు సేద తీరారు. శ్రీ సీతారాముల కళ్యాణ మండపంలో ప్రతీ ఏటా భక్తులకు కుర్చీలు వేసేవారు. ఈ సంవత్సరం కుర్చీలు లేకపోవడంతో కళ్యాణం చూడటానికి ఇబ్బంది పడ్డారు. దేవాదాయశాఖ, నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. చిన్న పిల్లలు, మహిళలు, 50 ఏళ్ళు పై బడినవారు ఇబ్బంది పడ్డారు. కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా ఏర్పాటు చేయలేరా..? అని భక్తులు గుసగుసలాడారు.

### ఖండవల్లిలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు



**పెరవలి, మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి వేడుకలు చూడాలంటే ఖండవల్లి రావాల్సిందేనని ఈ గ్రామంలో ఉన్న 18 రామాలయాల్లోనూ అత్యంత వైభవంగా వివాద రహితంగా శ్రీరామనవమి వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమని నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు అన్నారు. ఏప్రిల్ 17వ తేదీ బుధవారం శ్రీరామనవమి సందర్భంగా నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు రామాలయాలను సందర్శించి అక్కడ జరుగుతున్న కళ్యాణాలను వీక్షించారు. అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు వెంట ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ ఎంపీటీసీలు గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా దవులూరి జన్మదిన వేడుకలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి, వైసీపీ అభ్యర్థి అయిన దవులూరి దొరబాబు జన్మదిన వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. స్థానిక పార్టీ కార్యాలయంలో ఉదయం నుంచి రాత్రి వరకూ నియోజక వర్గ పరిధిలోని పార్టీ నాయకులు దొరబాబును కలిసి గజ మాలలతో సత్కరించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కేకులను కోయించి దొరబాబుకు తినిపించి వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు దవులూరి సుబ్బారావు, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరి లక్ష్మి నారాయణ, సామర్లకోట, పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ లు గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, బొడ్డు తులసి మంగ తాయారు, వైస్ చైర్మన్ లు ఊబా జాన్ మోసెస్, నెక్కంటి సాయి ప్రసాద్, నియోజక వర్గ పరిధి లోని అందరు పార్టీ కౌన్సిలర్ లు, పార్టీ నాయకులు, సర్పంచిలు, ఎంపీటీసీ లు పాల్గొని ఇంచార్జి దొరబాబు కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి మహా పర్వదినం సందర్భంగా సీతా రాముల కళ్యాణ పూజలు బుధవారం ఘనంగా సీతా రాముల కళ్యాణం జరిగాయి. సామర్లకోట పట్టణ మరియు గ్రామాల్లో ఈ కళ్యాణ పూజలు, అన్నధాన కార్యమాలు జోరుగా జరిగాయి. అయితే సామర్లకోట పట్టణంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప కళ్యాణ పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. అలాగే పట్టణంలో అన్ని రామాలయాల్లో కళ్యాణ పూజలు ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో జరగగా అర్చకులు శాస్త్రోక్తంగా కళ్యాణ పూజలు జరిపించారు. ఈ సందర్భంగా దాతలు సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. పూజలునంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా పంచారామ క్షేత్రం అయిన భీమేశ్వర ఆలయంలో ఆలయ అధికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో భక్త నాయకులు బిక్కిన సాయి తదితరులు భక్తులకు పానకాలు, సలిమిడి, వడపప్పు ప్రసాదాలను పంపిణీ చేశారు. పట్టణంలో సత్యనారాయణ పురం, పలు ప్రాంతాల్లో భారత్ మాతాసేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి తెలుగు రాష్ట్రల మున్సిపల్ కౌన్సిలర్ చాంబార్ మాజీ అధ్యక్షులు డా. గోరకపూడి చిన్నయ్య దొర కళ్యాణ పూజల్లో పాల్గొన్నారు. కాగా సీతా రాముల కళ్యాణన్ని తిలకించేందుకు ప్రజలు తండోపతండాలుగా తరలిరాగా రామాలాయాలాన్నీ భక్తులతో కితకిటలాడాయి. ఈ పూజల్లో పలువురు తెదేపా నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

### శ్రీమహారాణి సత్రం నందు శ్రీరామనవమి వేడుకలు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** మహారాణి వారి సత్రం నందు బుధవారం శ్రీరామనవమి సందర్భంగా సత్రం నందు శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకగా కార్యనిర్వాహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ దంపతులచే అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భం మహారాణి సత్రం ఆధ్వర్యంలో భక్తులకు జాకెట్టు, గాజులు, విసనకర్రలు, పంచాంగములను అందజేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. పుర ప్రముఖులు, సత్రం రైతులు, వేదపారాయణదారులు, అర్చకులు, సమీప దేవస్థానముల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సర్వం సన్నదం

- నేడు నోటిఫికేషన్ - నామినేషన్ల స్వీకరణ
- అధికారులతో ఆర్వో వెంకటరావు సమీక్ష



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మే 13వ తేదీన జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్టు కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు తెలిపారు. ఇందులో భాగంగా 18వ తేదీన ఫారం%-%1 ద్వారా నోటిఫికేషన్ విడుదల చేసి ఆ వెంటనే నామినేషన్ల స్వీకరణ ప్రారంభిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణపై బుధవారం సంబంధిత అధికారులతో నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశమై పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామిషేన్లు స్వీకరిస్తామన్నారు. 26వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందని, 29వ తేదీ లోపు నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చునన్నారు. కాకినాడ సిటీ నియోజకవర్గానికి సంబంధించి మిలటరీరోడ్డులోని శారదాదేవి ఆలయం ప్రాంతంలోని నగరపాలక సంస్థ కార్యాలయం నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. నామినేషన్లు స్వీకరించే ప్రాంతానికి 100 మీటర్ల విస్తీర్ణంలో ఆంక్షలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అభ్యర్థితోపాటు ఐదుగురిని మాత్రమే లోపలకు అనుమతిస్తామన్నారు. ప్రభుత్వ పనిదినాల్లో మాత్రమే నామినేషన్లు స్వీకరిస్తామని, ఫారం-2బి, ఫారం-26లో నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. వేసిన నామినేషన్లు/అఫిడవిట్‌లలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే 26వ తేదీ స్క్రూట్నీలోపుగా సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే అభ్యర్థులు తమ బి ఫారాలను 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు సమర్పించాలన్నారు. పోటీ చేసే అభ్యర్థులకు స్థానికంగా ఓటు లేకపోతే ఓటు ఉన్న ప్రాంతంలోని ఆర్వో తో ధృవీకరించిన పత్రాన్ని జత చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే 10 రూపాయలు బాండ్ పేపర్‌పై ప్రమాణపత్రాన్ని సమర్పించాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీలు రూ.5వేలు, ఇతర అభ్యర్థులు రూ.10వేలు చొప్పున డిపాజిట్ సొమ్ము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇతర సమాచారం కోసం నామినేషన్లు స్వీకరించే ప్రాంతం వద్దే హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేశామన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే సదరు హెల్ప్ డెస్క్ వద్ద మరింత సమాచారాన్ని పొందవచ్చునన్నారు. డిప్యూటీ కమిషనర్ గుంటూరుశేఖర్, ఏఆర్వో చల్లన్నదొర, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు నాయుడు, సీహెచ్ అనిల్‌కుమార్, పవన్ తదితరులు ఉన్నారు.

# శోభయమానంగా సీతారాముల కళ్యాణం

- 108 సంవత్సరాల నుండి పిచ్చుక వారి కుటుంబం కొనసాగిస్తున్న సీతారాములవారి సేవ
- లోక కళ్యాణం కోసం శ్రీరామకోటి పూర్తి చేసి భద్రాద్రి రాములోరికి సమర్పణ





**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీరామనవమిని పురస్కరించుకొని 108వ సీతారాములవారి కళ్యాణం పిచ్చుక వీర నాగేశ్వరావు, వీర భానుమతి దంపతులు స్థానిక ఆంజనేయ నగర్‌లోని తమ స్వగృహంలో శోభాయమానంగా నిర్వహించారు. లోక కళ్యాణం కోసం గత 108 సంవత్సరాల నుండి పిచ్చుక వంశీయులు సీత రాములవారి కళ్యాణం కుటుంబ సంప్రదాయంగా నేటికీ జరుపుతూ వస్తున్నారు. వీర నాగేశ్వరావు తాత, నానమ్మ అయిన పిచ్చుక నాగేశ్వరరావు సూరమ్మ దంపతులు పదకొండు దశాబ్దాల క్రితం ఇదేరోజు శ్రీరామనవమి నాడు సీతారాములవారి కల్యాణమహెూత్సవం ప్రారంభించి ప్రతి ఏటా నిర్వహించగా వారి తదనంతరం వారి కుమారుడు వీర్రాజు, పద్మావతి దంపతులు కుటుంబ సంప్రదాయాన్ని 50 సంవత్సరాలు కొనసాగించారు. 1987లో వీర్రాజు మరణంతో ఆ బాధ్యత వీర నాగేశ్వరావు వీర భానుమతి దంపతులు తీసుకొని ప్రతి ఏటా సీతారాములవారి కల్యాణ మహెూత్సవం శ్రీరామ నవమి నాడు కుటుంబ సంప్రదాయంగా జరుపుతూ వస్తున్నారు. అలాగే శ్రీరాములవారి మీద ఉన్న భక్తిని చాటుతూ పిచ్చుక వీర నాగేశ్వరావు వీర భానుమతి దంపతులు శ్రీరామ కోటి వ్రాసి భద్రాది రాముల వారికీ సమర్పించడం జరిగింది. సందర్భంగా వీర నాగేశ్వరావు మాట్లాడుతూ సీతారాములు తమ కుటుంబ ఇలవేల్పని, పెద్దల కాలం నుండి వస్తున్న కుటుంబ ఆచారాన్ని లోక కళ్యాణం కోసం కొనసాగిస్తున్నామని అన్నారు. శ్రీ క్రోధ నామ సంవత్సరంలో అందరు శ్రీరామ నామస్మరణ చేసి శుభాలు పొందాలని అన్నారు. స్వామివారి కళ్యాణం సాయిరాం శర్మ ఆధ్వర్యంలో జరగగా ఏలూరు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ శైలజ దంపతులు, పిచ్చుక వినోద్ బాబు, తులసి బృందాదేవి, జస్విత శ్రీ అక్షిత, బంధువులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు అన్నపూర్ణ పుట్టినరోజు వేడుకలు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలలో ముందుగా స్పందించి సమాజానికి, ప్రజలకు సేవలందించేవి స్వచ్ఛంధ సంస్థలేననినగరం మాజీ ఎమ్మెల్యే మనేపల్లి అయ్యాజీ వేమా అన్నారు. ప్రతి కుటుంబం ఘనంగా నిర్వహించుకునే పుట్టినరోజు వేడుకలను స్వచ్ఛంధ సేవకురాలు అయినవిల్లి మండలం మాజీ జడ్పీటీసీ గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని స్థానిక విలస గ్రామంలో మన్నా మినిస్ట్రీస్ న్యూ లైఫ్ సెంటర్ (కుష్ఠు మరియు ఎయిడ్స్ రోగుల పునరావాస కేంద్రం)లో వ్యాధి పీడితుల మధ్యలో జియంసి బాలయోగి చారిటబుల్ సొసైటీ (1999) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ అక్కిశెట్టి దుర్గారావు అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించు కోవడం కూడా తమ విలువలను చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా మాట్లాడుతూ కరోనా వంటి ఆపత్కాలంలో చేయూత విషయంలో ప్రభుత్వ వ్యవస్థల కంటే ముందుగా బాధితులకు అండగా మేమున్నామని నిలిచే స్వచ్ఛంధ సంస్థలు సమాజానికి ఆయువుపట్టు అని నేటి యువత సేవలో సేవా కార్యక్రమాల్లో మన ప్రాంతంలో అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతులను ఆదర్శంగా తీసుకుని మరింత చైతన్యంగా పాల్గొని స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. 26 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు సొంత ఖర్చులతో ఎవరి నుండి ఎటువంటి విరాళాలు సేకరించకుండా ఎన్నో రకాలుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో బాధితులకు అండగా నిలిచి ప్రజల మన్ననలు పొందుతున్న గంగుమళ్ళ దంపతులు అంబేద్కర్ కోనసీమ జిల్లాకే తలమానికిమని ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు. అనంతరం వ్యాధి పీడితులకు బ్రెడ్లు, పండ్లు, వస్త్రాలు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం జనసేన పార్టీ సమన్వయకర్త మద్దా చంటిబాబు, బిజెపి ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు (బాబి మాస్టారు), దళిత నాయకులు గిడ్ల వెంకటేశ్వరరావు, విశ్రాంత మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు అన్నా మినిస్ట్రీస్ అధినేత ఐ.ఇ కుమార్, అయినవిల్లి ఉప సర్పంచ్ పోలిశెట్టి రాజేష్, సిరిపల్లి మాజీ సర్పంచ్ బొక్కా రామచంద్రరావు, పొట్టిలంక మాజీ సర్పంచ్ వడ్డి మణి శ్రీనివాస్, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు మద్దా సునీతా రాంబాబు, చిల్లా వెంకటేశ్వరరావు, కంఠంశెట్టి నారాయణరావు, గొట్టిముక్కల నాగరాజు, అబ్బిరెడ్డి రాందాసు ఫౌండేషన్ ట్రస్ట్ మరియు అబ్బిరెడ్డి చెడీ తాలింఖానా అధినేతలు అబ్బిరెడ్డి సురేష్, రమేష్ మూర్తి, యుగంధర్, నంద్యాల చంటి, గుండాబత్తుల తాతాజీ, గండి సత్తిబాబు, నామాడి నాగబాబు, సూర్య హాస్పిటల్ అధినేత విళ్ళ గణేష్, తోలేటి ఉమ, నల్లా సత్తిబాబు, అమరా సత్యనారాయణ, నల్లా నాగు, నల్లా బ్రదర్స్, కొప్పిశెట్టి బ్రదర్స్ మరియు గంగుమళ్ళ యువసేన అభిమానులు పాల్గొన్నారు.

